# సంఖ్యా కాండము 23వ అధ్యాయము

## బిలాము బాలాకుకు చెప్పిన వర్తమానము

1 అప్పుడు బిలాము – ఇక్కడ నేను బలి అర్పించుటకు ఏడు బలిపీఠములను కట్టించి, ఇక్కడ ఏడు కోడెలను ఏడు పొట్టేళ్లను
సిద్ధపరచుమని బాలాకుతో చెప్పెను. 2 బిలాము చెప్పినట్లు బాలాకు చేయగా, బాలాకును బిలామును ప్రతిపీఠముమీద ఒక కోడెను ఒక
పొట్టేలును దహనబలిగా అర్పించిరి. 3 మరియు బిలాము బాలాకుతో –బలిపీఠము మీది నీ దహనబలియొద్ద నిలిచియుండుము, నేను
వెళ్లెదను; ఒకవేళ యెహోవా నన్ను ఎదుర్కొనునేమో; ఆయన నాకు కనుపరచునది నీకు తెలియచేసెదనని చెప్పి మెట్ట యెక్కెను. 4 దేవుడు
బిలాముకు ప్రత్యక్షము కాగా అతడు–నేను ఏడు బలిపీఠములను సిద్ధపరచి ప్రతిదానిమీదను ఒక కోడెను ఒక పొట్టేలును అర్పించితినని
ఆయనతో చెప్పగా, 5 యెహోవాఆ ఒక మాట బిలాము నోట ఉంచి – నీవు బాలాకు నొద్దకు తిరిగి వెళ్లి యిట్లు చెప్పుమనెను. 6 అతడు
బాలాకునొద్దకు తిరిగివెళ్లినప్పుడు అతడు మోయాబు అధికారులందరితో తన దహనబలియొద్ద నిలిచియుండెను. 7 అప్పుడు బిలాము
ఉపమానరీతిగా ఇట్లనెను– అరామునుండి బాలాకు తూర్పు పర్వతములనుండి మోయాబురాజు నన్ను రప్పించి – రమ్ము; నా నిమిత్తము
యాకోబును శపింపుము రమ్ము; ఇశ్రాయేలును భయపెట్టవలెను అనెను. 8 ఏమని శపింపగలను? దేవుడు శపింపలేదే ఏమని
భయపెట్టగలను? దేవుడు భయపెట్టలేదే. 9 మెట్టల శిఖరమునుండి అతని చూచుచున్నాను. కొండలనుండి అతని కనుగొనుచున్నాను
ఇదిగో ఆ జనము ఒంటిగా నివసించును జనములలో లెక్కింపబడరు. 10 యాకోబు రేణువులను ఎవరు లెక్కించెదరు? ఇశ్రాయేలు
నాల్గవపాలును ఎవరు లెక్కపెట్టగలరు?నీతిమంతుల మరణమువంటి మరణము నాకు లభించునుగాక. నా అంత్యదశ వారి అంతము
వంటి దగును గాక అనెను.

**Numbers 23** : ***Balak's sacrifice, Balaam pronounces a blessing instead of a curse.*** 23:1 And Balaam said unto Balak, Build me here seven altars, and prepare me here seven oxen and seven rams. 23:2 And Balak did as Balaam had spoken; and Balak and Balaam offered on *every* altar a bullock and a ram. 23:3 And Balaam said unto Balak, Stand by thy burnt offering, and I will go: peradventure the LORD will come to meet me: and whatsoever he sheweth me I will tell thee. And he went to an high place. 23:4 And God met Balaam: and he said unto him, I have prepared seven altars, and I have offered upon *every* altar a bullock and a ram. 23:5 And the LORD put a word in Balaam’s mouth, and said, Return unto Balak, and thus thou shalt speak. 23:6 And he returned unto him, and, lo, he stood by his burnt sacrifice, he, and all the princes of Moab. 23:7 And he took up his parable, and said, Balak the king of Moab hath brought me from Aram, out of the mountains of the east, *saying,* Come, curse me Jacob, and come, defy Israel. 23:8 How shall I curse, whom God hath not cursed? or how shall I defy, *whom* the LORD hath not defied? 23:9 For from the top of the rocks I see him, and from the hills I behold him: lo, the people shall dwell alone, and shall not be reckoned among the nations. 23:10 Who can count the dust of Jacob, and the number of the fourth *part* of Israel? Let me die the death of the righteous, and let my last end be like his!

## బిలాము రెండవ వర్తమానము

11 అంతట బాలాకు బిలాముతో నీవు నాకేమి చేసితివి? నా శత్రువులను శపించుటకు నిన్ను రప్పించితిని; అయితే నీవు వారిని
పూర్తిగా దీవించితివనెను. 12 అందుకతడు – యెహోవా నా నోట ఉంచినదాని నేను శ్రద్ధగా పలుకవద్దా? అని ఉత్తరమిచ్చెను.
13 అప్పుడు బాలాకు – దయచేసి నాతోకూడ మరియొక చోటికిరమ్ము. అక్కడనుండి వారిని చూడవచ్చును; వారి చివరమాత్రమే
కనబడును గాని వారందరు నీకు కనబడరు; అక్కడనుండి నా నిమిత్తము వారిని శపింపవలెనని అతనితో చెప్పి 14 పిస్గా కొననున్న
కావలివారి పొలమునకు అతని తోడుకొనిపోయి, యేడు బలిపీఠములను కట్టించి, ప్రతి బలిపీఠము మీద ఒక కోడెను ఒక పొట్టేలును
అర్పించెను. 15 అతడు – నీవు ఇక్కడ నీ దహనబలియొద్ద నిలిచియుండము; నేను అక్కడ యెహోవాను ఎదుర్కొందునని బాలాకుతో
చెప్పగా, 16 యెహోవా బిలామును ఎదుర్కొని ఒక మాటను అతని నోటఉంచి – నీవు బాలాకునొద్దకు తిరిగి వెళ్లి యిట్లు చెప్పుమనెను.
17 అతడు తన దహనబలియొద్ద నిలిచియుండెను. మోయాబు అధికారులును అతనియొద్ద నుండిరి. బాలాకు – యెహోవా యేమి
చెప్పెనని అడుగగా 18 బిలాము ఉపమానరీతిగా నిట్లనెను – బాలాకు, లేచి వినుముసిప్పోరు కుమారుడా, చెవినొగ్గి నా మాట
ఆలకించుము. 19 దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడుపశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడుఆయన చెప్పి చేయ
కుండునా?ఆయన మాట యిచ్చి స్థాపింపకుండుะ20 ఇదిగో దీవించుమని నాకు సెలవాయెనుఆయన దీవించెను;నేను దాని మార్చలేను.
21 ఆయన యాకోబులో ఏ దోషమును కనుగొనలేద ఇశ్రాయేలులోఏవంకరతనమును చూడలేదుఅతని దేవుడైన యెహోవా అతనికి తోడై
యున్నాడు. 22 రాజుయొక్క జయధ్వని వారిలోనున్నదిదేవుడు ఐగుప్తులోనుండి వారిని రప్పించెనుగురుపోతు వేగమువంటి వేగము వారికి

కలదు. 23 నిజముగా యాకోబులో మంత్రములేదుఇశ్రాయేలులో శకునము లేదుఆయాకాలములందు దేవుని కార్యములుయాకోబు
వంశస్థులగు ఇశ్రాయేలీయులకు తెలియ చెప్పబడును. 24 ఇదిగో ఆ జనము ఆడుసింహమువలె లేచునుఅది సింహమువలె నిక్కి
నిలుచును. అది వేటను తిని చంపబడిన వాటి రక్తము త్రాగువరకు పండుకొనదు. 25 అంతట బాలాకు– నీవు ఏ మాత్రమును వారిని
శపింపను వద్దు, దీవింపను వద్దు అని బిలాముతో చెప్పగా 26 బిలాము యెహోవా చెప్పినదంతయు నేను చేయవలెనని నేను నీతో
చెప్పలేదా? అని బాలాకు ఉత్తరమియ్యగా బిలాము మూడవ వర్తమానము 27 బాలాకు నీవు దయచేసి రమ్ము; నేను వేరొకచోటికి
నిన్ను తోడుకొని పోయెదను; అక్కడనుడి నా నిమిత్తము నీవు వారిని శపించుట దేవుని దృష్టికి అనుకూలమగునేమో అని బిలాముతో
చెప్పెను. 28 బాలాకు ఎడారికి ఎదురుగా నున్న పెయోరు శిఖరమునకు బిలామును తోడుకొని పోయిన తరువాత 29 బిలాము –
ఇక్కడ నాకు ఏడు బలిపీఠములను కట్టించి, యిక్కడ ఏడు కోడెలను ఏడు పొట్టేళ్లను సిద్ధపరచుమని బాలాకుతో చెప్పెను. 30 బిలాము
చెప్పినట్లు బాలాకు వేసి ప్రతి బలిపీఠము మీద ఒక కోడెను ఒక పొట్టేలును అర్పించెను.

***Balak's disappointment, and second sacrifice, Balaam again blesses Israel.*** 23:11 And Balak said
unto Balaam, What hast thou done unto me? I took thee to curse mine enemies, and, behold, thou hast blessed *them* altogether.
23:12 And he answered and said, Must I not take heed to speak that which the LORD hath put in my mouth? 23:13 And Balak
said unto him, Come, I pray thee, with me unto another place, from whence thou mayest see them: thou shalt see but the utmost
part of them, and shalt not see them all: and curse me them from thence. 23:14 And he brought him into the field of Zophim, to
the top of Pisgah, and built seven altars, and offered a bullock and a ram on *every* altar. 23:15 And he said unto Balak, Stand here
by thy burnt offering, while I meet *the LORD* yonder. 23:16 And the LORD met Balaam, and put a word in his mouth, and said,
Go again unto Balak, and say thus. 23:17 And when he came to him, behold, he stood by his burnt offering, and the princes of
Moab with him. And Balak said unto him, What hath the LORD spoken? 23:18 And he took up his parable, and said, Rise up,
Balak, and hear; hearken unto me, thou son of Zippor: 23:19 God *is* not a man, that he should lie; neither the son of man, that he
should repent: hath he said, and shall he not do *it?* or hath he spoken, and shall he not make it good? 23:20 Behold, I have
received *commandment* to bless: and he hath blessed; and I cannot reverse it. 23:21 He hath not beheld iniquity in Jacob, neither
hath he seen perverseness in Israel: the LORD his God *is* with him, and the shout of a king *is* among them. 23:22 God brought
them out of Egypt; he hath as it were the strength of an unicorn. 23:23 Surely *there is* no enchantment against Jacob, neither *is*
*there* any divination against Israel: according to this time it shall be said of Jacob and of Israel, What hath God wrought! 23:24
Behold, the people shall rise up as a great lion, and lift up himself as a young lion: he shall not lie down until he eat *of* the prey,
and drink the blood of the slain. 23:25 And Balak said unto Balaam, Neither curse them at all, nor bless them at all. 23:26 But
Balaam answered and said unto Balak, Told not I thee, saying, All that the LORD speaketh, that I must do? 23:27 And Balak said
unto Balaam, Come, I pray thee, I will bring thee unto another place; peradventure it will please God that thou mayest curse me
them from thence. 23:28 And Balak brought Balaam unto the top of Peor, that looketh toward Jeshimon. 23:29 And Balaam said
unto Balak, Build me here seven altars, and prepare me here seven bullocks and seven rams. 23:30 And Balak did as Balaam had
said, and offered a bullock and a ram on *every* altar.